ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 332 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 12 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# కడియం, దానంలకు క్లీన్ చిట్

## పార్టీ ఫిరాయింపుల వ్యవహారం...

### కడియం, దానంలపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్

### పార్టీ మారినట్టు సరైన ఆధారాలు లేవన్న స్పీకర్

### తాజా తీర్పుతో మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్



**హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లకు సంబంధించి శాసన సభాపతి(స్పీకర్) ప్రసాద్ కుమార్ కీలక తీర్పును వెలువరించారు. శాసన సభ్యులు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేశారు. ఆ ఇద్దరూ పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని తీర్పులో పేర్కొన్నారు. ఇదే అంశంపై గురువారం దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో విచారణ ఉండటంతో సభాపతి ఇవాళ నిర్ణయాన్ని వెల్లడించారు. దీంతో ఇప్పటివరకు పార్టీ ఫిరాయిపులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మందికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు.

అనర్హత పిటిషన్‌పై స్పందించిన దానం నాగేందర్ : తనపై వచ్చిన అనర్హత పిటిషన్‌ను స్పీకర్ డిస్మిస్ చేసిన అనంతరం దానం నాగేందర్ స్పందించారు. బీజేపీ, బీఆర్ఎస్, కేటీఆర్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన బీఆర్ఎస్ఎల్పీ భేటీకి తనను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కాలేదని కేసీఆర్‌కు ఇబ్బంది లేదని ఆయన వివరించారు. సీఎం పదవి పోయిందని కేటీఆర్‌కు చాలా ఇబ్బంది ఉందన్నారు. తనపై బీజేపీ ఎందుకు ఫిర్యాదు చేసిందని దానం నాగేందర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని ఆయన ఎద్దేవా చేశారు. ఎంపీగా ఓడిపోవడానికి కారణం బీజేపీ, బీఆర్ఎస్ అపవిత్ర కలయిక అని అన్నారు. తాను ఎంపీగా గెలిచి ఉంటే ఈ పంచాయతీ ఉండేది కాదన్నారు. తాను ఎక్కడా సభ్యత్వం తీసుకోలేదన్న ఆయన శాసనసభలోనూ ఎక్కడా విప్ జారీ కాలేదన్నారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఎక్కడ పని చేయలేదని వివరించారు.

"నాకు వ్యతిరేకంగా తీర్పు వచ్చినా ఉపఎన్నికలకు వెళ్లి గెలిచే వాడిని. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనం కోసం సీఎంపై బురద జల్లుతున్నారు. ముఖ్యమంత్రి పదవి తమ ఆస్తి అని కొందరు భావిస్తున్నారు. రేవంత్‌రెడ్డి సీఎం కావడం ఏంటని కొందరు బాధపడుతున్నారు. ఆయన ఆశించినట్టే గ్రేటర్ ఎన్నికల ఫలితాలు ఉంటాయి."- దానం నాగేందర్, ఎమ్మెల్యే

స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నా : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన



## తెలుగులో శివప్రతాప్ శుక్లా

# ప్రమాణం

### బాధ్యతలు స్వీకరించిన గవర్నర్

### హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు

**హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర 5వ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ ఆయనతో ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఉదయం 11.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవగా... శివప్రతాప్ శుక్లాను తెలంగాణ గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇచ్చిన ఉత్తర్వులను గవర్నర్ కార్యదర్శి దానకిశోర్ చదివి వినిపించారు. అనంతరం శివప్రతాప్ శుక్లా తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతల స్వీకరణ తర్వాత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ముఖ్యమంత్రి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గవర్నర్... సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. మంత్రివర్గ సహచరులతో

..మిగతా 2లో

## ఇరాన్‌కు చెందిన

# పలు నౌకలు ధ్వంసం

### హర్మూజ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత




**టెహ్రాన్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంసమయ్యాయి. తాము చేపట్టిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్రమంలనే దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది.ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేసేందుకు భారత్‌కు ఇచ్చిన అనుమతి వల్ల పుతిన్ సర్కార్‌కు పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం ప్రకటించింది.

# డాడీ, మోదీ, రేవంత్ రెడ్డిలే రాజకీయ ప్రత్యర్థులు: కవిత

### కష్టకాలంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అండగా నిలవలేదని ఆవేదన

### జైలు జీవితం తనను జగమొండిగా మార్చేసిందన్న జాగృతి అధ్యక్షురాలు



**హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

తాను తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అవసరమైతే తన తండ్రి కేసీఆర్‌నే తన జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తానని ఆమె వ్యాఖ్యానించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఖమ్మం నుంచి తనను పోలీసులు బలవంతంగా తరలించిన తర్వాత హైదరాబాద్‌లో ఆమె మరోసారి దీక్షకు దిగారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తన రాజకీయ పోరాటం డాడీ (కేసీఆర్), మోదీ, రేవంత్ రెడ్డిలతోనే ఉంటుందని తేల్చి చెప్పారు. పార్టీ నిలబడాలంటే ప్రత్యర్థులతో కొట్లాడక తప్పదని వ్యాఖ్యానించారు. లేఖ లీకైనప్పటి నుంచి కేసీఆర్, కేటీఆర్‌లతో తాను మాట్లాడలేదని, కేవలం తల్లితో మాత్రమే ఎమోషనల్‌గా టచ్‌లో ఉన్నానని వెల్లడించారు. 2022లో తనపై కేసు నమోదైనప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానని, ఆ సమయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "జైలు జీవితం నన్ను జగమొండిని చేసింది. నా ఈ పరిస్థితికి కారణమైన వారు కచ్చితంగా

..మిగతా 2లో

## రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు

# మా ప్రభుత్వ లక్ష్యం

### సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

### నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు

### వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి



**ఖమ్మం, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను

..మిగతా 2లో



## లోక్‌సభలో స్పీకర్‌పై

# వీగిన అవిశ్వాసం

### మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ

**న్యూఢిల్లీ, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారంనాడు వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతి పక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ గురు వారంనాటికి వాయిదా వేశారు. స్పీకర్ సభలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నా రని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస

..మిగతా 2లో

# కడియం, దానంలకు క్లీన్ చిట్



మొదటి పేజీ తరువాయి...

అనర్హత పిటిషన్ చట్టబద్ధం కాదని భావిస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. పార్టీ ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై కేసీఆర్ ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నించారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల నేతలు ఎంత మందిని చేర్చుకున్నారో చెప్పాలన్నారు. గతంలో చేసింది తప్పని భావించి, తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణలు చెబితే పదవికీ రాజీనామా చేసి ఉపఎన్నికకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ చట్టబద్ధం కాదని ఆయన వివరించారు. ఆ పార్టీ తనకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని అన్నారు. కేసీఆర్ ఎన్నడూ ప్రజలముందుకు వచ్చి ఫిరాయింపుల గురించి మాట్లాడలేదని ఆక్షేపించారు. సభలో బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వ్యవహరించలేదన్నారు. తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని ఆ పార్టీ నాయకత్వానికి దూరంగా ఉన్నాం.

ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ తీర్పువెలువరించిన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతికి క్లీన్ చీట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై దాడిగా ఆయన అభివర్ణించారు. ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని కేటీఆర్ అన్నారు.

ఇది కేవలం తీర్పు కాదని, అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని కేటీఆర్ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను వ్యక్తిగత లాభాల కోసం మార్చుకుంటే, స్పీకర్ దానికి ముద్ర వేస్తే ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో సమాధానం చెబుతారని వివరించారు.

# తెలుగులో శివప్రతాప్ శుక్లా ప్రమాణం





మొదటి పేజీ తరువాయి...

కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. గవర్నర్‌తో ఫొటో దిగారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, డీజీపీ శివధర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో మంత్రులు సీతక్క, అజారుద్దీన్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి

**సుసంపన్న తెలంగాణను నిర్మిద్దాం: గవర్నర్**

ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలంగాణ ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. "ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులారా.. ఈ పదవీ బాధ్యతలు వినమ్రతతో, గౌరవ భావంతో స్వీకరిస్తూ.. ఇది నాకు గొప్ప సత్కారంగా భావిస్తున్నా. నాపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించిన రాష్ట్రపతి, ప్రధానమంత్రికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇక్కడి ప్రజలకు సేవ చేయడం గర్వంగా, అదృష్టంగా భావిస్తున్నా. తెలంగాణ అంటే గొప్ప సంప్రదాయాలు, అసాధారణ పురోగతికి నిదర్శనం. నేను హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేసిన అనుభవం.. తెలంగాణ రాష్ట్రానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నా. ఈ ప్రాంతం.. ఆశలు, ఆవిష్కరణలు, సహనశక్తికి చిహ్నంగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వానికి, క్యాబినెట్ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు. మనమందరం కలిసి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు.. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ లక్ష్యాలను గౌరవిస్తూ ముందుకు సాగుదాం. అందరం సమష్టిగా సుసంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడానికి కలిసి పనిచేద్దాం. జై తెలంగాణ!" అని పేర్కొన్నారు.

# కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని

### పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

### కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు

**తిరువనంతపురం, మార్చి 11 (ప్రభాత ఉదయం)**



ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక

ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోదీ అన్నారు.

ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.



## లోక్‌సభలో స్పీకర్‌పై

# వీగిన అవిశ్వాసం

మొదటి పేజీ తరువాయి...

తీర్మానంపై మంగళవారం నుంచి బుధవారం వరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం. భారత ప్రజాస్వామ్యాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. స్పీకర్ ఉద్దేశాలను ఎవరూ తప్పు పట్టాల్సిన అవసరంలేదని అమిత్ షా అన్నారు. స్పీకర్ విధేయతను అనుమానించడం దురదృష్టకరం. స్పీకర్ స్థానం దిశగా ప్రతిపక్షసభ్యులు పేపర్లు విసిరారు. అందరూ లోక్‌సభ నిబంధనలు పాటించాలి. సభలో ఎలా మాట్లాడాలో థరూర్ నేర్పించాలి. కాంగ్రెస్ నేతలకు థరూర్ ఎందుకు హిత బోధ చేయరని అన్నారు. కాంగ్రెస్ నిబంధనలు పార్లమెంటును నడపజాలవు. తప్పులు సరిదిద్దుకొనేందుకు ప్రతిపక్షాలకు అవకాశం వచ్చిందని అమిత్ షా అన్నారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒక స్పీకర్ పై ఇలాంటి తీర్మానం రావడం దురదృష్టకరమని, ఇది పార్లమెంటరీ సంప్రదాయాలను కించపరచడమే అని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ స్థానాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అమిత్ షా స్పష్టం చేశారు. 'స్పీకర్ పదవికి రాజకీయాలతో సంబంధం లేదు. సభలో ఆయన అందరివాడు, అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే స్పీకర్ ఎంపిక జరిగింది. అటువంటి వ్యక్తి నిబద్ధతను, నిష్పక్షపాత వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. సభా నిబంధనలను కాంగ్రెస్ పార్టీ పదే పదే ఉల్లంఘిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం సభలో అమలవుతోన్న నిబంధనలు నెహ్రూ కాలంలో రూపొందబడ్డాయి, వాటిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సభా మర్యాదలను కాపాడటంతో ప్రతిపక్షాలు విఫలమవుతున్నాయి, నిబంధనలను పాటించకుండా స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

# డాడీ, మోదీ, రేవంత్ రెడ్డిలే రాజకీయ ప్రత్యర్థులు: కవిత

మొదటి పేజీ తరువాయి...

అనుభవిస్తారు" అని కవిత హెచ్చరించారు. భవిష్యత్తులో తెలంగాణ అస్తిత్వమే మదర్ బోర్డుగా పనిచేసే కొత్త పార్టీ వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం రాజ్యాంగం పట్టుకుని మాట్లాడే రాహుల్ గాంధీ, పేదల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆమె ప్రశ్నించారు.

ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు న్యాయం చేయాలంటూ కవిత చేపట్టిన దీక్షను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున భగ్నం చేసి ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. అయితే బాధితులకు కొత్త ఇళ్లు కట్టించి, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తన నిరాహార దీక్ష ఆపబోనని కవిత స్పష్టం చేశారు. భూముల రేట్లు పెరగడంతో పెద్దలకు కట్టబెట్టేందుకే పేదల ఇళ్లు కూల్చేశారని ఆమె ఆరోపించారు.

# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

### కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్

**హైదరాబాద్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు.వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా చెప్పుకొని కొందరు మోసం చేసినట్లు ఆరోపించారు. ఇన్నాళ్లు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సదుపాయాలు కల్పించలేకపోయినట్లు తెలిపారు. కోర్టు తీర్పు మేరకే ఇక్కడి భూముల్లో ఉన్నవారిని కలెక్టర్ ఖాళీ చేయించాల్సి వచ్చిందన్నారు. ఖాళీ చేయించే సమయంలో పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడొద్దని చెప్పామన్నారు. భూదాన్ భూములను ఎప్పటికైనా పేదలకే ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు.ఏ జిల్లా వారైనా సరే.. ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# రంగారెడ్డి జిల్లా నా జిల్లా..
# ఈ జిల్లా భూముల జోలికి వస్తే అడ్డుకుంటాం



హనుమాన్ నగర్ బస్తీ ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి



మాట్లాడుతున్న పి కార్తీక్ రెడ్డి

## మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లా నా జిల్లా.. ఈ జిల్లాకు చెందిన పేద ప్రజల ఇళ్లను కూల్చి పెద్దలకు కట్టబెడతామని చూస్తే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు. 50 సంవత్సరాలుగా రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ లో ప్రభుత్వ భుముల్లో ఇండ్లు నిర్మించుకుని జీవిస్తున్న ఆరు వందల కుటుంబాలు, వారి పిల్లలను ఇక్కడి నుంచి ఖాళీ చేయించాలని చూస్తున్న ప్రభుత్వం ఆటలు సాగనివ్వమన్నారు. బుధవారం హనుమాన్ నగర్ పేదలతో ఆమె బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అభివృద్ధి చేస్తుంటే మా అక్క అడ్డుపడుతున్నదని చెబుతున్న మ ఎఖ్యమంత్రి రేవంత్రెడ్డి హనుమాన్ నగర్ లో బస్తీ ఏర్పాటుకు స్వర్గీయ ఇంద్రారెడ్డి కుటుంబం కారణమన్నారు. వారికి ఇండ్లపట్టాలు ఇవ్వడానికి గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని ఏర్పాట్లు పూర బియ్యాయని, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఆ పనులు ఆగిపోయాయన్నారు. తాను ఇతర నియోజకవర్గానికి వెళ్లిన నేపథ్యంలో, తనను ఎవరు సంప్రదించకపోవడంతో హనుమాన్ నగర్ వాసులకు ఇండ్ల పట్టాలు అందలేదని. అభివృద్ధి చేస్తామంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమాన్ నగర్ లోనే పేదలకు ఇళ్ల పటాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2000 సంవత్సరంలో ఇంద్రారెడ్డి మరణం తర్వాత ఎన్నికలలో హనుమాన్నగర్ కు వచ్చిన తనకు ఈ ప్రాంత ప్రజలు అండగా నిలిచారని, అప్పట్లో నారా చంద్రబాబు నాయుడు వచ్చిన ఈ ప్రాంత ప్రజలు నా వెంటే ఉన్నారని గుర్తు చేశారు. హనుమాన్ నగర్ బస్తీ ప్రజల కోసం ఎంతటి పోరాటానికైన వెనుకాడేది లేదన్నారు. నేను ఉన్నన్ని రోజులు చేవెళ్ల (ఒక నాడు చేవెళ్ల నియోజకవర్గంలో ఈ ప్రాంతం అంతర్భాగం) ను ఎవరు ముట్టుకోలేరు అని స్వర్గీయ ఇంద్రారెడ్డి అనేవారని, నేను వెళ్లిపోయిన నా ఎముకలు కొట్లాడుతాయని చెబుతుండేవారని, అందుకేనేమో ఇంద్రన్న స్థాపించిన హనుమాన్ నగర్ బస్తీని కా పాడుకోవడానికి నేను ఇక్కడికి వచ్చానేమో అని అన్నారు. ముఖ్యమంత్రి మీరు అభివృద్ధి చేస్తున్నామని అనుకుంటే నేను 2013లో హనుమాన్నగర్ వాసులకు ప్రభుత్వం నుంచి ఇప్పించిన ఆర్డర్ ను మీరు కొనసాగించండి అని అన్నారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు కు లేఖ రాస్తానన్నారు. అవకాశం వస్తే అసెంబ్లీలో సమస్యను లేవదీస్తానన్నారు. ముఖ్యమంత్రి సభలలో తీయగా మాట్లాడుతున్నారని, ఆయన కళ్లన్ని ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయి... ఎక్కడ పేదల భూములు ఉ న్నాయని చూస్తున్నాయన్నారు. మూసీ సుందరీకరణ కు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్ కు ఏంటి సంభందం అని ప్రశ్నించారు. ఏ మూలకు భూమి ఉ న్న దాన్ని సీఎం రేవంత్రెడ్డి లాగేసుకోవాలనుకుంటున్నాడన్నారు. హనుమాన్నగర్ ప్రజలకు డక్కా తగిలినా కార్తీక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. 40 సంవత్సరాల నుంచి మా అక్క ను ఈ ప్రాంత ప్రజలు గెలిపిస్తునే ఉ న్నారని ముఖ్యమంత్రి అంటున్నారని, మా ద్యాస ప్రజలు



తమ బాధలు చెప్పుకుంటున్న హనుమాన్ నగర్ బస్తీ మహిళలు

అని మీ లాగ భూములు లాక్కొవడం కాదని అందుకే మరో నలబై సంవత్సరాలు కూడా ఈ ప్రాంత ప్రజలు మా కుటుంబానికి అండగా ఉంటారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి శంషాబాద్, మల్కారం, కొడంగల్ కు రయ్యని వెళ్లడానికి రోడ్డు పనుల కోసం భూముల సేకరణ చేస్తామని అం టున్నారని, ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ పేరుతో భూములు లాక్కొవాలని ప్రయత్నం చేస్తున్నారని, దీన్ని కూడ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి చేస్తామంటే మా మద్దతు ఉంటుందని. అదే సమయంలో పేదలను కొడతామంటే తమ కుటుంబం అడ్డుపడుతుందన్నారు.

పేదలపై ముఖ్యమంత్రి మీకు ప్రేమ ఉంటే హనుమాన్ నగర్ ప్రజలకు అదే ప్రాంతంలో ఇళ్ల పట్టాలు ఇవ్వండి అని సూచించారు. చిన్న రోడ్డు, పాములు, తేళ్లు ఉన్నప్పటి నుంచి హనుమాన్ నగర్ బస్తీ ప్రజలు ఇక్కడ ఉంటున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో మూసీని బాగు చేయడానికి రూ.1100కోట్లతో ప్రతిపాధనలు తయారు చేయగా, అదే ప్రతిపాధనలను నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 7వేల కోట్లకు తీసుకువెళ్లారని, దీని వెనుక ఎవరి లాభాలు ఉ న్నాయని ప్రశ్నించారు. హనుమాన్ నగర్ వాసులకు నాలుగు ఎకరాలు ఇచ్చి ఇక్కడే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఎకో పార్కు ప్రారంభోత్సవ సమయంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నైట్ వ్యాపారం చేసుకునేలా చేస్తా... లాడ్జ్ లు రెస్టారెంట్లు కట్టిస్తా.. రాత్రంతా వ్యాపారం చేసుకోవచ్చని అశోక్ యాదవ్ నీవు కూడా వ్యాపారాలు చేసుకోవచ్చని వారి పార్టీ నాయకున్ని ఉద్దేశించి మాట్లాడారని, ఏం వ్యాపారాలు చేయమని ముఖ్యమంత్రి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. . రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను, రంగారెడ్డి జిల్లా కు వస్తే సబితమ్మను తిట్టడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని వాపోయారు. సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి వి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, రెండు సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో ముఖ్యమం త్రిగా కేసీఆర్, మంత్రి గా సబితా ఇంద్రారెడ్డి కావడం ఖాయమని, తాను మరో 30 సంవత్సరాలు రాజకీయంలో ఉంటానని కార్తీక్ రెడ్డి అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు, మ ఎనిసిపల్ అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని, ముఖ్యమంత్రి చెప్పాడని అతిగా ప్రవర్తిస్తే అధికారంలో కి వచ్చాక వారి భరతం పడతామని హెచ్చరించాడు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాజేంద్రనగర్ నియోజకవర్గానికి శని దాపురించిందన్నారు. పేదల గుడిసెలు లాక్కొని వేలం వేసి వందల కోట్లు సం పాదించుకోవాలని చూస్తున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజలను కాపాడుకోవాల్సిన ఎమ్మెల్యే కొట్టేవానితో కలసి నేను కొడతానంటే ఎలా అని ప్రశ్నించారు. 20 సంవత్సరాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కుక్కలు చింపిన విస్తరివలే అయ్యిందన్నారు. హనుమాన్నగర్ తో మా ఇంటికి విడదీయరాని బంధం ఉ ందని, మీ కు నేను ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాశ్, మాజీ కౌన్సిలర్ కె సౌభాగ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కోప్షన్ సభ్యులు కొలన్ సుభాష్ రెడ్డి , హైదర[illegible]డ డివిజన్ అధ్యక్షులు శెట్టిగారి నరేందర్ రావు, రాజేంద్రనగర్ డివిజన్ కు చెందిన ఎడ్లకాడి సూర్యం, ఎర్రోళ్ల యాదయ్య, శీలం తిరుపతిరెడ్డి, దు ంబాల ఉ మారెడ్డి, పచ్చ శ్రీనివాసులు, స్థానిక నాయకులు నారాయణస్వామి, రోజా, దశరథ్, వహిదాబేగం, సుల్తానా బేగం, వి గోపాల్, హనుమంతు తదితులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ రాంబాగ్‌లో ప్రభుత్వ స్థలం విషయంలో
# ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం
### సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించిన హైడ్రా కమిషనర్... త్వరలోనే చర్యలు తీసుకుంటామన్న ఏవీ రంగనాథ్



రాంబాగ్ రామాలయం స్థలం ను కాపాడాలని ధర్నా చేస్తున్న వివిధ ప్రాంతాల ప్రజలు..



భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ ఏ వీ రంగనాథ్..



సంఘటన స్థలం వద్ద ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, మార్చి 11 (ప్రభాత ఉదయం):**

అత్తాపూర్ రాంబాగ్- చిన్న అనంతగిరి శివాలయం మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమి విషయంలో రెండు వర్గాల మధ్య వివాధం కొనసాగుతుంది. బుధవారం ఓ వర్గం ప్రజలు పెద్ద ఎత్తున ఆ స్థలం వద్దకు చేరుకుని నిరసన చేపట్టడం, మరొ వర్గం వారు కూడా అధిక సం ఖ్యలో అక్కడికి రావడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు తమ సిబ్బందితో వచ్చి పరిస్థితిని సమీక్షించి ఎలాంటి గొడవలు జరుగకుండ బందోబస్తు చర్యలు చేపట్టారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రామ లు సంఘటన స్థలానికి చేరుకుని ఆ స్థలం ప్రభుత్వానిదని. ఎవరు ఆ స్థలంలోకి వెళ్ళ వద్దని సూచనలు చేశారు.

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తన సిబ్బందితో ప్రభుత్వ భూమి పరిశీలన :**

రాంబాగ్ రామాలయాన్ని ఆనుకుని ఉన్న 6,444 గజాల ప్రభుత్వ భూమి విషయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి , తహసీల్దార్ బి రాములు లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగానాథ్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. బుధవారం ఆ స్థలం వద్ద రెండు వర్గాలు గుమి గూడాయని, ఓ వర్గం ప్రజలు పెద్ద ఎత్తున అక్కడ ధర్నాలు చేస్తున్నారని



ఓ వర్గం వారు రేకులతో వేసిన ప్రహరీ

తెలుసుకుని హైడ్రా కమిషనర్ ఏవీ రంగానాథ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాల ప్రజలతో మాట్లాడారు. స్థలం ప్రభుత్వానిదని, ఏ మతానికి చెందినది కాదని గుర్తు చేశారు. దానిపై అధికారులతో చర్చించి, అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి విచారణ చేసిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డుల్లో ప్రభుత్వ పోరంబోకు అని ఉన్నట్లు అధికారులు చెబుతున్నారని గుర్తు చేశారు. ఒక వర్గం వారు తమకు ఆ స్థలం కావాలని అడిగి ఉండవచ్చు కానీ ప్రభుత్వం ఇవ్వలేదని తెలిసిందన్నారు. కోర్టు మూడు నెలలోపు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చినట్లు పత్రాలు చెబుతున్నాయని, అంతలోనే ఓ వర్గం రేకులతో ప్రహరీ నిర్మించడం కరెక్టు కాదన్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలుసుకుని చర్యలు తీసుకుంటామన్నారు. దానికి ఇరు వర్గాలు సహకరించాలన్నారు.

**ఇరు వర్గాలకు నచ్చ చెప్పిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ :**

రాంబాగ్ రామాలయం పక్కన ఉన్న వివాధ స్పద స్థలం వద్దకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ చేరుకుని ఇరు వర్గాల ప్రతినిధులతో చర్చించారు. హైడ్రా, రెవెన్యూ, పోలీసులు ఈ స్థలం గురించి విచారణ చేస్తున్నారని, అది ప్రభుత్వానిదా.. ఎవరికైన ఇచ్చారా.. దేవాదాయ శాఖకు చెందిన స్థలమా అని దర్యాప్తు చేస్తున్నారని, వారు తీసుకునే నిర్ణయానికి అందరు కట్టుబడి ఉండాలని సూచించారు.




కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందుకున్న లబ్ధి దారులు

## కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

**బుద్వేల్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

పేద, మధ్య తరగతి కుటుంబాలకు కళ్యాణలక్ష్మీ, షాదీ మ బారక్ పథకాలు వరం లాంటివని, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ మం డలానికి చెందిన 842 మంది లబ్దిదారులకు తహసీల్దార్ బొమ్మ రాములు తో కలసి రూ. 100,116ల చొప్పున రూ. 8,42,97,672లను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు వేలాది కుటుంబాలకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అం దజేయడం జరిగిందన్నారు. బుధవారం చెక్కులు అందుకున్న వారిలో 168 కళ్యాణ లక్ష్మి, 674 షాదీ మ బారక్ చెక్కులు ఉ న్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం ఇచ్చే రూ. 100,116లను పొందుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక నాయకులు వీపీ లలిత్, సయ్యద్ ముజమిల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్




అధికార భాష ఎలా అమలు జరుగుతుంది అనే విషయంపై చర్చిస్తున్న అధికారులు

## అధికార భాషను ఎలా అమలు చేస్తున్నారు.. అని తెలుసుకోవడానికి వచ్చిన అధికారి

**బుద్వేల్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ నగరంతో పాటు రాజేంద్రనగర్ లో ఉన్న భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అనుభంద సంస్థలలో అధికార భాష అయిన హింధీ అమలు ఎలా జరుగుతుంది.. సరైన ప్రాధాన్యత ఇస్తున్నారా.. అని నేరుగా తెలుసుకోవడానికి న్యూ ఢిల్లీ నుంచి ఐసీఏఆర్ అధికార భాష విభాగం జాయింట్ డైరెక్టర్ రామ్ దయాల్ శర్మ రాజేంద్రనగర్ లోని జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) కు వచ్చారు. ఆయనకు ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి తమ సంస్థలో అధికార భాష అమలు కోసం చేపడుతున్న కార్యక్రమాలను అధికార భాస, అసిస్టెంట్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ మహేశ్ కుమార్ తో కలసి వివరించారు. ఈ సమావేశంలో సెం ట్రల్ డ్రై లాండ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, అగ్రికల్చరల్ టెక్నాలజీ అప్లికేషన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, ఇండియన్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్, నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సంస్థలలో కూడా అధికార భాష అయిన హిందీ అమలు ఎలా ఉందో తెలుసుకున్నారు. వారు చేస్తున్న కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.




అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య ను కలసి వినతి పత్రం అందచేస్తున్న మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు

## మహనీయుల జయంతి ఉత్సవాలకు సహకరించండి

**బుద్వేల్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో చేపట్టనున్న బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణకు సహకారం అందించాలని కోరుతు బుధవారం అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్యను కలసిన ఉ త్సవాల కమిటీ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉత్సవానుఉ అధికారికంగా నిర్వహించడానికి నిధులు కేటాయించాలని, అందుకు గాను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అందజేసిన సిఫార్సు లేఖ ను డిప్యూటీ కమిషనర్ కు అందజేశారు. డిప్యూటీ కమిషనర్ ను కలసిన వారిలో జయంతి ఉత్సవాల వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ప్రధాన కార్యదర్శి మంగలారం శ్రీనివాస్ తదితరులున్నారు.

# లక్ష్యం ఉంటేనే విజయం- విద్యార్థులకు ప్రేరణ

## చిన్నారుల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాల కీలక పాత్ర

## ప్రజలకు ఆరోగ్య ఉప కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 11 (ప్రభాత ఉదయం):**

లక్ష్యం ఉంటేనే విజయం తథ్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆకస్మికంగా సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణను పరిశీలించారు. 6, 8, 9, 10వ తరగతి గదుల్లో జరుగుతున్న బోధన విధానాన్ని గమనించి, విద్యార్థులతో మాట్లాడారు. పది విద్యార్థుల చదువు స్థాయిని తెలుసుకునేందుకు పాఠ్యాంశాలపై కొన్ని ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను పరీక్షించారు. అలాగే గణితం, జీవ శాస్త్ర పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులు బోధనను మరింత సమర్థమంతంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, తాగునీరు, పరిశుభ్రత వంటి సదుపాయాలను కూడా పరిశీలించారు. పరీక్షలు సమీపించిన నేపథ్యంలో విద్యార్థులు పాఠ్యాంశాలను ప్రతిరోజూ ఖచ్చితంగా చదువుతూ, లక్ష్యాన్ని పెట్టుకుని కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహించారు.అనంతరం అదే మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ నేపథ్యంలో కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల నిల్వలు, టీకా కార్యక్రమాల అమలు వంటి అంశాలను సమీక్షించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు అవసరమైన టీకాలు సమయానికి ఇవ్వాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. అలాగే ఆరోగ్య సేవలు గ్రామస్థులకు సమర్థంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు.తదనంతరం అదే మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ క్రమంలో కేంద్రంలోని చిన్నారుల హాజరు, పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. అలాగే వంట గదిని పరిశీలించి, పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించి, కేంద్రంలో శు భ్రతను కాపాడాలని, భోజనాన్ని మంచిగా ఉడకపెట్టి అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అందే పోషకాహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అదే మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ మేరకు నీటి ట్యాంకు పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామంలోని వీధులు, కాలువలు, చెత్త నిర్వహణ విధానం వంటి అంశాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో చెత్త పేరుకుపోకుండా సమయానికి తొలగించాలని, ప్రజలు కూడా పరిసరాలను శు భ్రంగా ఉంచేందుకు సహకరించాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.అదే విధంగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అందరూ కలిసి సమన్వయంతో ఎల్లప్పుడూ కూడా స్వచ్ఛమైన గ్రామ వాతావరణం కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ పరిశీలనలో డీపీఓ వసంత, హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా వ్యాప్తంగా బ్యాంకింగ్ కార్యకలాపాల పురోగతి

వివిధ ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలును సమీక్షించడానికి, కలెక్టర్ నారాయణ రెడ్డి స సూచనల మేరకు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రంగారెడ్డి జిల్లాకు చెందిన జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, అదనపు కలెక్టర్ ఎల్ బి కె. శ్రీనివాస్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. అన్ని బ్యాంకులు, జిల్లా పరిపాలన, ఆర్బిఐ, నాబార్డ్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో, వివిధ రుణ పథకాల యొక్క వివరణాత్మక సమీక్ష, ముఖ్యంగా వ్యవసాయ అడ్వాన్సులు, ఎం ఎస్ ఎం ఈ అడ్వాన్సులు , విద్యా రుణాల పంపిణీల కింద పురోగతిని చేపట్టారు. ఎం ఎస్ ఎం ఈ యూనిట్లు మరియు విద్యార్థులకు క్రెడిట్‌ను అందించడంలో ఎదురయ్యే సమస్యలను వివరంగా చర్చించారు మరియు క్రెడిట్ ప్రవాహాన్ని మెరుగుపరచడానికి అర్హత కలిగిన రుణాల సకాలంలో మంజూరు , పంపిణీని నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని బ్యాంకులకు సూచించారు.జిల్లాలో ఆర్థిక చేరికను పెంచడానికి మరియు ఆర్థిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి బ్యాంకులు , ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయ ప్రయత్నాలను చైర్మన్ నొక్కి చెప్పారు. రుణ ప్రాసెసింగ్‌ను క్రమబద్ధీకరించడానికి మరియు క్రెడిట్ డెలివరీలో అడ్డంకులను పరిష్కరించడానికి చర్యలు కూడా చర్చించబడ్డాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా యొక్క సంభావ్య క్రెడిట్ ప్రణాళికను కూడా సమావేశంలో ఆవిష్కరించారు.



# బొల్లారం బీజేపీలోకి భారీ చేరికలు

**పటాన్ చెరు, మార్చి11 (ప్రభాత ఉదయం):**

బొల్లారం జీహెచ్ఎంసీ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ కాలనీకి చెందిన లక్ష్మీదేవి, మంజునాథ్ లు తన బృందంతో కలిసి సుమారు 100 మంది కార్యకర్తలతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరారు.బిజేపి నాయకులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ.. "దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి పనులు, అలాగే బొల్లారంలో కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉంటూ చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు చెప్పారు. రాబోయే రోజుల్లో ఆనంద్ రెడ్డితో కలిసి నడుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీల నుంచి బీజేపీ సిద్ధాంతాలను నమ్మి వస్తున్న కార్యకర్తలను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని, పార్టీ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ చారి జనరల్ సెక్రెటరీ అఖిల్, అరుణ్, విష్ణు చారి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గడ్డపోతారం మున్సిపాలిటీ సర్వే నెంబర్ 181 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

## బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో

## భారీ బందోబస్తు మధ్య నేలమట్టం

**పటాన్ చెరు, మార్చి 11 (ప్రభాత ఉదయం):**


"వాళ్ళు మొక్కుబడిగా కూలుస్తారు -వీళ్ళు మళ్ళీ మళ్ళీ కట్టేస్తారు" అనే శీర్షికతో "ప్రభాత ఉదయం " పత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి ఎట్టకేలకు అధికారులు స్పందించారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి గ్రామ సర్వే నెంబర్ 181 లో ప్రభుత్వ భూమి కబ్జా చేసి నిర్మించిన ఇళ్లను జిన్నారం మండల రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ బుధవారం 23 అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. సర్వే నెంబర్ 181 లో రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే ఈ ప్రభుత్వ స్థలం పై కబ్జా దారుల కన్నుపడింది. మున్సిపల్ సాధారణ ఎన్నికల సమయంలో అధికారులు ఎన్నికల విధుల్లో ఉండటం ఆశరాగా తీసుకుని కబ్జాదారులు రాత్రికిరాత్రి వేగవంతంగా పునాదులు నిర్మించి,23 ఇళ్ళను అక్రమంగా నిర్మించారు. దీంతో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఖాజిపల్లి కి చెందిన కొందరు స్థానికులు సైతం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఎట్టకేలకు స్పందించిన రెవెన్యూ , మున్సిపల్ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు జరిపారు.ఈ కార్యక్రమంలో జిన్నారం తాహసిల్దార్ దేవదాసు, ఆర్ ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# బొల్లారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి

**పటాన్ చెరు, మార్చి 11 (ప్రభాత ఉదయం):**

బొల్లారం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా, డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన పాఠశాలగా బొల్లారం ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు డిస్టిక్ సైన్స్ ఫెయిర్, ఇస్రో మిషన్ వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం పాఠశాలకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. ముఖ్య అతిథులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగీలాల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల చరిత్రను తెలిపే విధంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ , స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు , యువజన నాయకుల అబ్దుల్ బషీర్ , చక్రపాణి, వెంకటయ్య గారు, మాజీ వార్డ్ సభ్యులు భాస్కర్, మహేందర్ రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 11(ప్రభాత ఉదయం)**

రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఆయన విజయవంతంగా సేవలు అందించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.


శుభాకాంక్షలు తెలిపుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

# బహ్రెయిన్ నుంచి క్షేమంగా స్వదేశానికి వచ్చిన నగర వాసులు

**బుద్వేల్, మార్చి 11 (ప్రభాత ఉదయం) :**

బహ్రెయిన్ నుండి సురక్షితంగా స్వదేశానికి చేర్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుగు కుటుంబాల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేశారు. బహ్రెయిన్‌లో చిక్కుకున్న 65 మంది భారతీయ పౌరులను అత్యంత వేగంగా, మానవతా దృక్పథంతో స్పందించి స్వదేశానికి చేర్చడంలో సహకరించిన భారత ప్రభుత్వానికి , తెలంగాణ ప్రభుత్వానికి మేము మా ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ తరలింపు ప్రక్రియలో కీలక పాత్ర పోషించి, సమన్వయం చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు , కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కు మా హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు . దమ్మమ్ నుండి కొచ్చికి ప్రత్యేక విమానం ద్వారా మమ్మల్ని తీసుకురావడంలో చొరవ చూపిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కూడా మేము రుణపడి ఉంటామన్నారు. మా గొంతును ప్రభుత్వాలకు వినిపించి, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సౌదీ అరేబియా నుండి అవసరమైన ట్రాన్సిట్ వీసాలుఇప్పించడంలో భారత ప్రభుత్వం చేసిన దౌత్యపరమైన కృషి అభినందనీయం అన్నారు . బాధితులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి నిరంతరం శ్రమించిన బహ్రెయిన్ తెలుగు అసోసియేషన్ (బీ టీ ఏ) మరియు గల్ఫ్ ఎయిర్‌వేస్ కృషిని మేము ప్రత్యేకంగా కొనియాడుతున్నామన్నారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారి సేవా దృక్పథం మమ్మల్ని ఎంతగానో కదిలించింది. ఫిబ్రవరి 28 నుండి మార్చి 10 వరకు, ఆ ప్రాంతంలోని తెలుగు కుటుంబాలు మరియు చర్చిలు ఎంతో ఉదారతతో 65 మందికి ప్రతిరోజూ అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజన సౌకర్యాలు కల్పించారు.ఈ క్లిష్ట సమయంలో మాకు అండగా నిలిచిన బహ్రెయిన్‌లోని ప్రతి తెలుగు బిడ్డకు, వారి నిస్వార్థ సేవకు మేము శిరస్సు వంచి నమస్కరిస్తున్నామని క్రిస్టియన్ మైనారిటీ విభాగం నాయకులు గోనె సాల్మన్ రాజు అన్నారు.



బహ్రెయిన్ నుంచి నగరానికి క్షేమంగా వచ్చిన నగర వాసులు

# 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

## జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 11 (ప్రభాత ఉదయం):**

2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో, అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.జిల్లాలో జనాభా గణన--2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి సందీప్ కుమార్ ఝా బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే



గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు.అనంతరం శిక్షణ నిర్వాహకులు, సీపీఓ చినకోట్యా నాయక్ మాట్లాడుతూ.. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం గణాంక అధికారులు రవి నాయక్, హిమ వర్ష, ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆర్డీవోలు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం

### పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలం అల్వాల్ పాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం పాఠశాల వార్షికోత్సవం మరియు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ సవారన్న మ మండల విద్యాధికారి రవీంద్రబాబు, ఉప సర్పంచ్ వేమారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పద్మమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ తిమ్మారెడ్డి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారు సూచించారు. వీడ్కోల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. చివరగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఉపాధ్యాయులు మరియు అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమారి, శైలజ, ఆంజనేయులు, షబానా, శివకుమార్, విద్యావతి, సైదన్న, నరసింహులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ అండ్ బి కమిషనర్ కె. శివ కుమార్ నాయుడు

## ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ చర్యలు

### ఆర్ అండ్ ఆర్ కమీషనర్ కె. శివకుమార్ నాయుడు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 11(ప్రభాత ఉదయం):**

జిల్లా లో దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులకు అవసరమైన భూ సేకరణ కు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అర్ డ బి కమీషనర్ కె. శివకుమార్ నాయుడు తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా.... బుదవారం మీని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతి పై ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆర్ అండ్ బి కమీషనర్ కె. శివకుమార్ నాయుడు సమీక్షించారు. ఈ సందర్భంగా దేవాదుల ప్రాజెక్టు, గౌరవెల్లి, తపాస్‌పల్లి, అశ్వారావుపల్లి, ఆర్.ఎస్. ఘన్‌పూర్, రిజర్వాయర్ పూర్తి చేయుటకు తీసుకున్న చర్యలు...అలాగే ఇంకా ఏమైనా భూ సేకరణ చేయాల్సి ఉన్నదని కమీషనర్ ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ చేయుటకు త్వరతగతిని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గౌరవెల్లి ప్రాజెక్టు, రిజర్వాయర్ మ ఇతర ప్రాజెక్టులకు రిక్విజేషన్ ఇచ్చిన వాటికి సర్వేలు చేసి పెగ్ మార్కింగ్ ను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇట్టి పనులు పురోగతి పై క్రమం తప్పకుండా సమీక్షిస్తానని కమీషనర్ తెలిపారు. ప్రాజెక్టులకు ఇంకా అదనంగా అవసరమైతే రిక్వీజేషన్ ను భూమి సేకరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కమార్ ఝా మాట్లాడుతూ... భూ సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులు కెనాల్స్, రిజర్యాయర్ పనులలో పురోగతిని సాధించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. పనులను త్వరితగతిని పూర్తి చేయుటకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ బి. సీతారామ్ , ఈఈ లు , డిఈ లు, ఎఈ లు, రెవెన్యూ శాఖ అధికారులు, ల్యాండ్ అండ్ సర్వే శాఖల అధికారులు, ఎస్డిసి యూనిట్ -1 ఉ2 అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఐ శ్రీనివాసులు , యువనాయకులు ముల్కి తేజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 11(ప్రభాత ఉదయం)**



ఎర్రవల్లి మండలం ఆర్ఐ శ్రీనివాసులు, యువ నాయకులు ముల్కి తేజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి అనితా శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఆర్ఐ శ్రీనివాసులు, యువ నాయకులు ముల్కి తేజేశ్వర్ రెడ్డి లు కేక్ కట్ చేశారు. అనంతరం వారిని సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయులు నరసింహ్మారెడ్డి, శశిధర్ రెడ్డి, విజయ్ కుమార్, మధుగౌడ్ మహేందర్ నాయుడు, నరేష్, తేజా, సుదర్శన్, పటేల్ నవీన్ రెడ్డి, తేజా రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, చందు, విశ్వాస్,సాయి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## పీజీ సెంటర్లో ఫ్రెషర్స్ డే వేడుకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం)**

స్థానిక పీజీ సెంటర్ గద్వాలలో ఈరోజు అనగా బుధవారం నాడు సీనియర్స్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘనంగా స్వాగత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి గారు పాల్గొని విద్యార్థులకు సందేశమిస్తూ విద్యార్థులు తమ లక్ష్యం వైపు పయనించాలని, మశిక్షణతో కూడిన జీవితంతో లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఏ లక్ష్యం కోసం అయితే ఈ కళాశాల ప్రాంగణంలోకి అడుగుపెట్టారో ఆ లక్ష్యాన్ని సహకారం చేసుకోవడానికి ఈ రెండు సంవత్సరాల కాలంలో కళాశాల మీకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని సూచించారు. అలాగే సీనియర్ జూనియర్ విద్యార్థులు సామరస్యంతో చక్కని వాతావరణాన్ని సృష్టించాలని, చిన్న చిన్న మనస్పర్ధలను పక్కన పెట్టి కళాశాలలో నిర్వహించే అన్ని కార్యక్రమాలలో సమిష్టిగా సమైక్యంగా పాల్గొనాలని సూచించారు. ఎలాంటి దుర్వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రులు ఏ లక్ష్యం కోసం అయితే కళాశాల కు పంపించారో వారి కలలను సాకారం చేయడంలో మీ వంతు ప్రయత్నం చేయాలని సూచించారు . క్రమశిక్షణతో మనస్ఫూర్తిగా ప్రయత్నిస్తే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని తద్వారా కళాశాలకు మీ తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన వారు అవుతారని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా ఆటపాటలతో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు .ఈ ఉదయం నుంచి విద్యార్థులు అందమైన రంగవల్లుల తో కళాశాల ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు . సీనియర్ జూనియర్ విద్యార్థుల ఆటపాటలు ,కేరింతలతో కళాశాల ప్రాంగణంలో మార్మోగిపోయింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా ఆటపాటలతో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ గోపీనాథ్ రాథోడ్ ,డాక్టర్ కే మహేందర్ ,డాక్టర్ రవి షరీన్ ,రఫీ ,రంగారెడ్డి ,నరేష్ రెడ్డి ,తిరుపతయ్య, వేణుగోపాల్ ,సుప్రియ, లక్ష్మయ్య, శ్రీనివాసులు, బోధనేతర సిబ్బంది అన్వేష్, ప్రేమలత, కలీం లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు అధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల బదిలీలపై బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు

### జనగామ జిల్లా సోషల్ మీడియా ప్రతినిధి మాసంపెల్లి సాత్విక్ పటేల్

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 11 (ప్రభాత ఉదయం):**



పంచాయతీ కార్యదర్శుల బదిలీలపై బిఆర్ఎస్ సోషల్ మీడియా చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని జనగాం జిల్లా సోషల్ మీడియా ప్రతినిధి మాసంపెల్లి సాత్విక్ పటేల్ తీవ్రంగా ఖండించారు. పరిపాలనా అవసరాల మేరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను బిఆర్ఎస్ నాయకులు తప్పుగా చూపిస్తూ రాజకీయ రంగు పూసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని సాత్విక్ పటేల్ అన్నారు. జిల్లాలో ఎక్కడ కార్యదర్శుల కొరత ఉందో, ఒకే గ్రామంలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్యదర్శులు ఉన్న చోట ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలనే ఉద్దేశంతోనే డిప్యూటేషన్ విధానంలో బదిలీలు జరిగాయని తెలిపారు. దీనిని పాలకుర్తి నియోజకవర్గాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్యగా చూపించడం పూర్తిగా అర్థరహితమన్నారు. బిఆర్ఎస్ నాయకులు తమ పాలనలో గ్రామపంచాయతీలను అప్పుల పాలుచేసి, అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని చెప్పారు. అప్పట్లో చేసిన పనులకు బిల్లులు కూడా ఇవ్వలేకపోయారని, ఇప్పుడు అదే నాయకులు పరిపాలనా నిర్ణయాలపై నైతిక హక్కు లేకుండా విమర్శలు చేయడం హాస్యాస్పదమని విమర్శించారు.




## శాస్త్రీయ దృక్పథంతో సమాజ అభివృద్ధి

### జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం)**

ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, గద్వాల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక వేసవి శిబిరం సందర్భంగా శిబిరంలో ముఖ్య అతిథిగా గద్వాల్ జిల్లా జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి పాల్గొని "విజ్ఞాన శాస్త్రఅభివృద్ధిలో మహిళల పాత్ర" అనే అంశంపై అవగాహన కల్పించారు. మహిళలు విజ్ఞాన శాస్త్ర రంగం అభివృద్ధి లో ముందుకు రావాలని, సమాజలోఉన్న రుగ్మతలు మూఢ నమ్మకాలు, బాణామతి,నిరక్షరాశ్యత బాల్య వివాహాలు నిర్మూలిచాలంటే విద్యార్థి దశలోనే శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు మహిళలు సమాజంఅభివృద్ధిలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. అంతకు ముందు వెంకంపేట గ్రామ శివాలయం మరియు విధుల్లో చెత్తను శుభ్రపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డా " ఏ మీనాక్షి గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుట ప్రతి ఒక్కరి బాధ్యత అని వాలంటీర్లు గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి. జగన్ మోహన్, అధ్యాపకులు లక్ష్మీనారాయణ , సాయి తేజ , విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆకాశ రామన్న అంతా ఉట్టిదే

### సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను కొట్టిపారేసిన కేటిదొడ్డి పోలీసులు

### ఖాకీల లంచాలపై ఆరాతీసిన పోలీసులు

### అసత్యవార్తలను వైరల్ చేసినవారిపై చర్యలు తీసుకుంటాం: కేటిదొడ్డి ఎస్ఐ పి.శ్రీనివాసులు

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం)**

ఖద్దర్ చాటున కామ క్రీడలు అనే శీర్షికతో ఇటీవల ఓ దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో రంగంలోకి దిగిన కేటిదొడ్డి పోలీసులు రహస్య విచారణ చేపట్టినట్లు, జిల్లాలోని గట్టు, కేటిదొడ్డి మండలంలో ఓ గ్రామాలలోని మాజీ ప్రజా ప్రతినిధులు మైనర్ బాలిక, మహిళలపై అఘాయిత్యం చేశారంటూ బాధితులు కోర్టులో ప్రైవేట్ కేసు వేయడంతో పూర్తి స్థాయిలో విచారణ చేయాలంటూ జిల్లా పోలీస్ అధికారులకు నోటీసులు అందాయని ఓ ప్రధాన దిన పత్రికలో కథనం వెలువడింది. ఈ నేపథ్యంలో కేటిదొడ్డి పోలీసులు రహస్య విచారణ చేపట్టినట్లు తెలిసింది. కాగ ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను కేసుల కాకుండా తప్పించేందుకు స్థానిక పోలీస్ సిబ్బంది రూ.5లక్షలు బేరం కుదిరిందంటూ బుధవారం సోషల్ మీడియాలో ఓపోస్టు వైరల్ అయింది. దీంతో సీరియస్ గా తీసుకున్న గద్వాల సీఐ టి.శ్రీను ఆధ్వర్యంలో కేటిదొడ్డి ఎస్ఐ పి.శ్రీనివాసులు రహస్య విచారణ చేపట్టారు. కోర్టు ఆదేశాల మేరకు బాధితులను, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను గోప్యంగా విచారణ చేపట్టినట్లు కేటిదొడ్డి మండలంలో చర్చించుకుంటున్నారు. పోలీస్ సిబ్బంది నిందితులను తప్పించారంటూ చేస్తున్న అరోపణలు నిరాదారమైనవని కేటిదొడ్డి పోలీసులు వెల్లడిస్తున్నారు. సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాస్తవాలు తెలుసుకుని వార్తలను ప్రచురించాలని, లేని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆకాశరామన్న పేరు తో 47 పేజీలతో కూడిన ఫిర్యాదు కాపీలు సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆకాశరామన్న అంతా డూప్ అని, ఆ గ్రామంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని, ఆకాశరామన్న ను నిరాదారమైన ఆరోపణలు చేసిన వ్యక్తుల భరతంపడుతామని కేటిదొడ్డి ఎస్ఐ పి..శ్రీనివాసులు హెచ్చరిస్తున్నారు.




## భూసార పరీక్షతో.. అధిక దిగుబడి

**కేటిదొడ్డి,మార్చి10(ప్రభాత ఉదయం)**

రైతులు అధిక పంట దిగుబడులు సాధించేందుకు భూసార పరీక్షలు చేసుకొని విత్తనాలు వేసుకోవాలని రైతులకు కేటిదొడ్డి మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కేటిదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు నానో ఎరువులు మరియు నేల ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి రైతులకు నానో యూరియా, నానో డిఏపీ వంటి నానో ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు, తక్కువ పరిమాణంలో ఎక్కువ ఫలితం పొందే విధానం, మరియు ఎరువుల సమర్థ వినియోగం గురించి వివరించారు. అదేవిధంగా నేల నమూనాల సేకరణ ప్రాముఖ్యత, నేల పరీక్షల ద్వారా పంటలకు అవసరమైన పోషకాలను తెలుసుకుని సమతుల్య ఎరువుల వినియోగం చేయడం వల్ల దిగుబడులు పెరగడమే కాకుండా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. ప్రతి ఏడాది రైతులు తమకున్న భూమిలో మట్టి పరీక్షలు చేసుకొని పంటలు వేసుకోవాలని, ఏపంట సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందో రైతులకు సూచించారు. పంటలకు సరైన మోతాదులో ఎరువులు వేసేందుకు భూసార ఫలితాలు మేలు చేస్తాయని ఆయన వివరించారు. రైతులు తమ పొలాల నుండి నేల నమూనాలను ఇచ్చి పరీక్ష చేయించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్, లక్ష్మయ్య, వ్యవసాయ అధికారి నిహారిక , గ్రామ రైతులు మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించకుండ తయారు చేసిన నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం








**బుద్వేల్, మార్చి 11 (ప్రభాత ఉదయం)**

కల్తీ, హానికరమైన పదార్థాలతో అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ చేస్తున్న రెండు ఇండ్లపై మైలార్దేవుపల్లి పోలీసులు దాడులు చేసి పెద్ద ఎత్తున ముడి సరుకు, అల్లం వెల్లుల్లి పేస్ట్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి... అలీనగర్, సుబాన్ నగర్ ప్రాంతాలలో కొందరు నిభందనలకు విరుద్ధంగా కల్తీ, హానికరమైన పదార్థాలు వాడి అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారని సమాచారం వచ్చింది. వెంటనే పోలీసులు దాడులు నిర్వహించగా అలీనగర్ లో సెవెన్ కుక్స్ పేరు మీద మహ్మద్ జియా ఉద్దీన్ (45), సుబాన్ కాలనీ పేస్ - 2 లోని ఓ ఇంట్లో అర్జున్ ఎంటర్ప్రైజెస్ పేరు మీద మహ్మద్ మజహార్ అలీ(47)లు ఎలాంటి అనుమతులు లేకుండ, శుభ్రత పాటించకుండ అపరిశుభ్రమైన వాతావరణంలో పాడైపోయిన వెల్లుల్లి పాయలు తీసుకువచ్చి వాటిలో ప్రమాదకరమైన కెమికల్స్ కలపి అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారు. అలా తయారు చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్ ను స్థానిక దుకాణాలు, నగరంలోని దుకాణాలకు అమ్ముతున్నారు. సెవెన్ కుక్స్ దుకాణం నుంచి 12 చిన్న డ్రమ్ములలలో నాణ్యతగా లేని అల్లం పేస్ట్, ఐదు కాటన్లలో అర కేజీ అల్లం పేస్ట్ డబ్బాలు, ఎటువంటి లేబుల్ లేకుండ సెవెన్ కుక్స్ పేరు మీద ఉన్న 200 లేబుల్స్ కలిపి 510 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్ ను స్వాధీనం చేసుకున్నారు. అర్జున్ ఎంటర్ప్రైజెస్ నుంచి నాలుగు డ్రమ్ములలో నాణ్యత లేని అల్లం పేస్ట్, ఒక కాటన్ లో ఐదు కేజీల డబ్బాలు, బ్లాక్ గోల్డ్ స్పైసెస్ కాటన్లలో అర కేజీ అల్లం పేస్ట్ డబ్బాలు, ఎటువంటి లేబుల్ లేకుండ సెవెన్ కుక్స్ పేరు మీద ఉన్న 200 లేబుల్స్ కలిపి 510 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్ ను స్వాధీనం చేసుకున్నారు. అర్జున్ ఎంటర్ప్రైజెస్ నుంచి నాలుగు డ్రమ్ములలో నాణ్యత లేని అల్లం పేస్ట్, ఒక కాటన్ లో ఐదు కేజీల డబ్బాలు, బ్లాక్ గోల్డ్ స్పైసెస్ పేరు మీద ఉన్న రెండు కిలోల లేబుల్లు, అల్లం పేస్ట్ చిక్కగా రావడానికి వాడే జనంజాన్ గమ్ పౌడర్ 1.5 కేజీలు కలసి మొత్తం 165 కేజీలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసు న్నారు.

# భూ కబ్జాదారు నుండి మాకు న్యాయం కావాలి

**మమ్మల్ని మోసం చేసిన భూ కబ్జాదారులు నిలదీస్తే చంపుతా అని బెదిరిస్తున్నాడు.**

**మా భూమి మాకు రాకపోతే ఆత్మహత్య శరణ్యం.,**

**హెచ్ ఆర్ సి కు, డిజిపి కు,మల్కాజిగిరికమిషనర్ కు కమలాకర్ రెడ్డి పై ఫిర్యాదు..**






**రాజేంద్రనగర్, మార్చి11(ప్రభాత ఉదయం)**

తమ ఇంటి స్థలాల పత్రాల పై కమలాకర్ రెడ్డి అనే వ్యక్తి ఫోర్జరీ సంతకం చేసి ప్రశ్నిస్తే రౌడీలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని .... అంబర్ పేట్ ప్రాంతానికి చెందిన ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల బాబురావు, ఎడ్ల అశోక్ లు అన్నారు. హైదరాబాద్ లోని హైదర్ గూడ అత్తాపూర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులు మాట్లాడుతూ.... అంబర్ పేట్ ప్రాంతానికి చెందిన ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల బాబురావు, ఎడ్ల అశోక్ లు ముగ్గురు అన్నదమ్ములు. వీరి తండ్రి నుండి సంక్రమించిన ఆస్తి సర్వే నంబర్ 33/10, 33/11 చెంగిచెర్ల లో 22 ఎకరాలకు గాను వీరు వెంచర్ వేసినారు. అందుకుగాను 444 ప్లాట్లను ఈ ముగ్గురు అన్నదమ్ములు అంబర్పేట ప్రాంతానికి చెందిన కమలాకర్ రెడ్డి అనే వ్యక్తికి కమిషన్ బేస్ పైన ప్లాట్లు విక్రయించే వారు. కమలాకర్ రెడ్డి తెలివిగా ఈ ముగ్గురు అన్నదమ్ముల్లో పెద్దవాడైన శ్రీనివాస్ (73) నుండి ఒరిజినల్ పత్రాలు నమ్మించి 47 ప్లాట్లను సుమారు ( 10300 చదరపు గజాల) ఎవరికి తెలియకుండా ఎడ్ల శ్రీనివాస్ సంతకాన్ని ఫోర్జరీ చేసి 47 ప్లాట్లను కాజేశాడు. ముగ్గురు అన్నదమ్ములు కమలాకర్ రెడ్డిని నిలదీస్తే రౌడీలు, గుండాలతో బెదిరిస్తూ, రాజకీయ అండబలంతో కోర్టులో వేసిన దావా ను కూడా తప్పు పట్టించి ఈ ముగ్గురు అన్నదమ్ముల కుటుంబాల సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని మీడియా సమావేశంలో వ్యక్తపరిచారు. అదేవిధంగా త్వరలో హ్యూమన్ రైట్స్ కమిషన్ కు , రాష్ట్ర డిజిపి కు, మల్కాజిగిరి కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు..

## కాలనీలలో పారిశుద్ధ్య ప్రగతికి చర్యలు

**16వ వార్డు కౌన్సిలర్ వేదావతి వెంకటేశ్వర్ రెడ్డి**

**99 రోజుల కార్యాచరణ ప్రణాళిక**

**గద్వాల,మార్చి11(ప్రభాత ఉదయం)**



గద్వాల మున్సిపాలిటి పరిధిలోని 16 వార్డులో గల అన్ని కాలనీలలో పారిశుద్ధ్య ప్రగతికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్ వేదావతి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రగతి కార్యక్రమంలో భాగంగా బుధవారం 16వ వార్డులో డ్రైనేజీ కాలువను శుభ్రం చేయించారు. వార్డులో చెత్త చెదారాలు వేరువేయడం, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వేదావతి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు ఒక మంచి అవకాశం వచ్చిందని, దానిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటామని స్పష్టం చేశారు. ప్రగతి ప్రణాళిక చర్యలలో భాగంగా వార్డులో పారిశుద్ధ్య పనులతో పాటు వీధి దీపాలు, నీటి సరఫరా, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం శ్రీకృష్ణ గ్రాండ్ హోటల్ ను మున్సిపల్ అధికారులతో కలిసి కౌన్సిలర్ వేదావతి కిచెన్, ఇతర సెక్షన్స్ లలో తనిఖీలు చేశారు. ఆహార పదార్థాలను ఏరోజు కారోజు మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హోటళ్లలో వంట గదుల నుంచి పదార్థాల తయారీ, విక్రయాలన్నీ నిబంధనల మేరకు ఉండాలని, లేకపోతే సంబంధిత యజమానులకు జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగు తుందని కౌన్సిలర్ వేదావతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు ఉన్నారు.



## ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించాలి:

**కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం)**

లైసెన్స్ సర్వేయర్లు నిబంధనల ప్రకారం ప్రజలకు ఉత్తమమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 69 మందికి లైసెన్స్ పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే సర్వేకు సంబంధించిన సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రైవేటు భూములతో పాటు నక్ష లేని గ్రామాలకు సర్వే చేయవచ్చన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రైవేట్ సర్వేయర్లకు పారితోషికం చెల్లించబడుతుందని తెలిపారు. ఆయా భూముల బౌండరీల సర్వేకు, ఇతర పనులకై దరఖాస్తు చేసుకున్న పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలను అనుసరించి సర్వే చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ క్రమబద్ధీకరణకు కూడా లైసెన్స్ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. లైసెన్సు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన వారందరికీ కలెక్టర్ లైసెన్స్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి నూకరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గోవిందు, వివిధ మండలాల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలంలోని జాంపల్లిలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులు వ్యవహరించి అలరించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా, ఎంఈఓ, హెచ్ఎం గా, ఉపాధ్యాయులుగా విద్యార్థులు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ అనుభవం చాలా మంచి అనుభూతి మిగిల్చింది అన్నారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరుమాల రేవతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల బ్లాక్‌లను పరిశీలించిన హౌసింగ్ ఎండి గౌతమ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి11(ప్రభాత ఉదయం)**

హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ కార్యదర్శి, .ఎం.చైతన్య కుమార్ , చీఫ్ ఇంజనీర్ హౌసింగ్, డి. చంప్లా నాయక్ పిడి హౌసింగ్ రంగారెడ్డి, .పి. బలరామ్ విజిలెన్స్ అధికారి మహేశ్వరంలోని మంఖల్-1ని సందర్శించి కొంతమంది లబ్ధిదారులతో సంభాషించారు , మే నాటికి ఆక్యుపెన్సీ 100% ఉంటుందని , జలమండలి సహాయంతో తగినంత నీటి సరఫరా అందించాలని , అన్ని అంశాలలో తగిన ధృవీకరణ తర్వాత నిర్మాణానికి ముందు మంఖల్-1 స్థానంలో నివసిస్తున్న స్థానిక ౨2 దరఖాస్తుదారులను కవర్ చేయాలని ఆదేశించారు. శంషాబాద్ సర్కిల్ నుండి మ్యాప్ దరఖాస్తుదారులు, లబ్ధిదారులతో సంభాషించిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలో పి పి పి పి లో కూడ పాల్గొన్నారు.




## బ్యాంకింగ్ కార్యకలాపాల పురోగతిపై సమీక్షించిన కలెక్టర్ నారాయణ

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి11(ప్రభాత ఉదయం)**

జిల్లా వ్యాప్తంగా బ్యాంకింగ్ కార్యకలాపాల పురోగతి , వివిధ ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలును సమీక్షించడానికి, కలెక్టర్ నారాయణ రెడ్డి ... సూచనల మేరకు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రంగారెడ్డి జిల్లాకు చెందిన జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, అదనపు కలెక్టర్ ఎల్ బి కె. శ్రీనివాస్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. అన్ని బ్యాంకులు, జిల్లా పరిపాలన, ఆర్.బి.ఐ, నాబార్డ్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో, వివిధ రుణ పథకాల యొక్క వివరణాత్మక సమీక్ష, ముఖ్యంగా వ్యవసాయ అడ్వాన్సులు, ఎం ఎస్ ఎం ఈ అడ్వాన్సులు విద్యా రుణాల పంపిణీల కింద పురోగతిని చేపట్టారు. ఎం ఎస్ ఎం ఈ యూనిట్లు , విద్యార్థులకు క్రెడిట్‌ను అందించడంలో ఎదురయ్యే సమస్యలను వివరంగా చర్చించారు క్రెడిట్ ప్రవాహాన్ని మెరుగుపరచడానికి , అర్హత కలిగిన రుణాల సకాలంలో మంజూరు పంపిణీని నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని బ్యాంకులకు సూచించారు.జిల్లాలో ఆర్థిక చేరికను పెంచడానికి , ఆర్థిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి బ్యాంకులు , ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయ ప్రయత్నాలను చైర్మన్ నొక్కి చెప్పారు. రుణ ప్రాసెసింగ్‌ను క్రమబద్ధీకరించడానికి మరియు క్రెడిట్ డెలివరీలో అడ్డంకులను పరిష్కరించడానికి చర్యలు కూడా చర్చించబడ్డాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా యొక్క సంభావ్య క్రెడిట్ ప్రణాళికను కూడా సమావేశంలో ఆవిష్కరించారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో పరిశీలించిన ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి శేషాద్రి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి11(ప్రభాత ఉదయం)**

డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ను సీఎం ప్రధాన కార్యదర్శి.వి. శేషాద్రి ,, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్, అకునూరి మురళి ఐఏఎస్ తెలంగాణ ప్రభుత్వ విద్యా కమిషన్ చైర్‌పర్సన్ కె. చంద్రారెడ్డి అదనపు కలెక్టర్ (రెవెన్యూ), .డి. చంపా నాయక్ పిడి హౌసింగ్, కె.అనంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఆర్‌డిఓ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం మండలంలోని ఆరుట్ల గ్రామంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ పనులను పరిశీలించి, పనులను మెచ్చుకున్నారు . హుజూర్ నగర్ 2 బెడ్‌హమ్ హౌసింగ్ కాలనీలో కూడా అదే మోడల్ స్కూల్ నిర్మించబడుతుందని చెప్పారు. మరియు ఆరుట్ల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను కూడా తనిఖీ చేసి, లబ్ధిదారులు , ప్రేరేపిత లబ్ధిదారులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులతో నిర్మాణ వ్యయాన్ని ఎలా తగ్గించాలో చర్చించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608